రైతు సోదరులకు విజ్ఞప్తి
తొందరగా పెరిగి కాపునకు వచ్చేవి, అధిక దిగుబడి యిచ్చేవి, శ్రేష్ఠమైన
కొబ్బరి మొక్కలు
అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.
వివరములకు: రెడ్డి వెంకట రామారావు,
తాపేశ్వరంపోస్టు, ద్వారపూడి ఆర్. ఎస్., తూ. గో. జిల్లా

ఉదయం 304634

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
29-1-'74
THE ANDHRA PATRIKA
Regd VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 292
పుటలు : 4
వెల : 18 పైసలు

నేత్ర రక్షణకు, ముఖ అకర్షణకు
డిలైట్ ఆప్టికల్ కో
హోల్‌సేల్, రిటైల్ డీలర్లు
అలంకార్ సినిమా వద్ద, గాంధీనగరం,
విజయవాడ-3 ఫోన్ :732 68 P.P.
నేత్రదోషములు నిర్ధారణ చేసి అద్దాలు అమర్చి పైన సలహాలు యిచ్చుట మా ప్రత్యేకత.

హరిజనుల అభివృద్ధికి ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు: ఈ ఏడు రు. 60 లక్షలు, వచ్చేఏడు రు. $1\frac{1}{2}$ కోటి ఖర్చుతో పథకాల అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28: హరిజనులకు ఆర్థిక సహాయ సంస్థ నెలకల్పడానికి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు, ఈ సందర్భంలో చురుకుగా పని జరుగుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

వ్యవసాయం, పశుగణ అభివృద్ధి, లఘు, గ్రామీణ, కుటీర పరిశ్రమలలో హరిజనులు తమ కార్యకలాపాలు సాగించడానికి బ్యాంకులు, జీవితబీమాసంస్థ, తదితర ఆర్థిక సహాయ సంస్థలనుంచి పరపతి పొందడానికి హరిజన ఆర్థిక సహాయ సంస్థ తోడ్పడగలదని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకుమంత్రి బదులు చెప్పారు.

మరో ఉప ప్రశ్నకు మంత్రి బదులు చెపుతూ, ఈ సంస్థలో 15 మంది సభ్యులు ఉండగలన్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్ ఈ సంస్థలో హరిజనులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని సూచించారు. సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా హరిజనుని నియమించాలని శ్రీ సి. ఎ. కె. రావు సూచించారు.

ఈ సంస ద్వారా వెనుకబడిన కులాలకు ఏమైన ప్రయోజనం కలిగిస్తారా అని శ్రీ వంకా సత్యనారాయణ(సి. పి. ఐ.)అడుగగా వెనుకబడిన కులాలకు ఆర్థిక సహాయ సంస్థను వెనక్కిలుత్తామని ముఖ్యమంత్రి యిదివరకే ప్రకటించి ఉన్నారని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి వెల్లడించారు.

ఈ సంస్థ ఈ ఏడాది రు. 60 లక్షలు, వచ్చే ఏడాది కటిన్నర రూపాయలతో హరిజనుల ఆర్థికాభివృద్ధికి కార్యక్రమాలు అమలు చేస్తుందని మంత్రి వివరించారు.

కరన్‌సింగ్ నివాసం ఎదుట డాక్టర్‌ల ధరణా

న్యూఢిల్లీ, జనవరి 28: సమ్మెచేస్తున్న ఢిల్లీ జూనియర్ డాక్టర్లు అనేక వందలమంది తమ సహోద్యోగులనీ, ఇబ్బందులనీ సత్వరం పరిష్కరించాలనేగట్టిపట్టుతో న్యాయపరచేనిమిత్తం నేటి ఉదయం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ నివాసగృహం ఎదుట ఒక్కరోజుధరణాని ప్రారంభించారు. వీరిలో చాలామంది కేడిడాక్టర్లున్నూ వున్నారు.

గ్రేడెడ్ జీతాలు అమల్చకోవడం, మెరుగైన సర్వీస్ పరిస్థితులనీ కోరుతూ ఈ నెల మొదటితేదీ నుంచీ భారతరాజధానిలోని 7 ప్రధానమైన ఆసుపత్రులకు చెందిన 2 వేల మంది పైగా జూనియర్ డాక్టర్‌లు సమ్మె చేస్తున్నారు.

దేశవ్యాపితంగా సంఘీభావనమ్మె: మహారాష్ట్రలో

ఢిల్లీ డాక్టర్‌లకు సంఘీభావంగా దేశంలో ఇతరచోట్ల డాక్టర్‌లతోపాటు మహారాష్ట్రలోని సుమారు 2600 మంది రెసిడెంట్ డాక్టర్లు రెండు రోజుల సమ్మె నేడు ప్రారంభించారు. ఈ రెండు రోజుల సమ్మెకు రెసిడెంట్ డాక్టర్‌ల అఖిలభారత ఫెడరేషన్ పిలుపునిచ్చింది.

గుంటూరులో

గుంటూరు మెడికల్ కాలేజీ అసోసియేషన్‌కు చెందిన 2 వందల మంది పైగా డాక్టర్‌ల రెండు రోజుల సమ్మె నేడు ప్రారంభించారు. సంఘీభావంగా డాక్టర్ యులమంచిలి శివాజీ తెలియజేశారు.

కేంద్రోద్యోగులకు బకాయిల చెల్లింపు

న్యూఢిల్లీ, జనవరి 28: మూడవ వేతన సంఘం సిఫార్సుల విషయంలో ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అనుసరించి బకాయిలు, అలవెన్సులను ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో చెల్లించటానికి వీలు లేని కేంద్రోద్యోగులకు, రెండు మూడు తరగతి ఉద్యోగులకు 150 రూపాయలు, నాల్గవ తరగతి ఉద్యోగులకు 100 రూపాయలు అన్ ఎకౌంటు'' లో చెల్లిస్తారు.

అన్ ఎకౌంటు మొత్తాన్ని ఉద్యోగులకు రావలసిన బకాయిల మొత్తానికి సరిగ్గా సర్దుతారు.

మేయర్ విజ్ఞప్తి

పుర ప్రముఖులు, సాంఘిక సంస్థల



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన సాయుధబలాల విన్యాసాలలో ఒక దృశ్యం.

అహ్మదాబాద్‌లో నిరవధిక కర్ఫ్యూ: శాంతి రక్షణ బాధ్యత సైన్యం స్వీకరణ

అహ్మదాబాద్, జనవరి 28: హింసాకాండతో సంక్షుభితమై పోయిన అహ్మదాబాద్ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను నేటి మధ్యాహ్నం సైన్యం స్వీకరించడంతో, నగరం పూర్తిగా నిర్మానుష్యమై పోయింది.

నేటి ఉదయం ఆరు గంటలకు కర్ఫ్యూ సడలించిన తర్వాత అయిదు గంటలపాటు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసే వారిలో దుకాణాలు రిటపిటలాడి పోయాయి. మధ్యాహ్నంలోపలే దుకాణాలు మూసి వేయడం, ప్రజలు యిళ్లకు చేరి పోవడం జరిగింది.

మధ్యాహ్నం 12 గంటలకు నిరవధిక కర్ఫ్యూ ప్రారంభమైన తర్వాత, సైనికులు కల్లోలిత ప్రాంతాలలో పరిస్థితి ఎదుర్కొనడానికి సిద్ధమై నిలిచారు.

బోచ్ జిల్లా రాజపిప్లా పట్టణంలో నిన్న జరిగిన కాల్పుల్లో గాయపడిన వారలో ఇద్దరు నిన్న రాత్రి బరోడా ఆసుపత్రిలో మరణించడంతో ఈ కాల్పుల్లో మృతుల సంఖ్య మూడుకు పెరిగింది. గాయపడిన మరో వ్యక్తి పరిస్థితి క్షీణిస్తున్నది.

గుజరాత్‌లో పోలీసు కాల్పులవల్ల యిప్పటి వరకు మరణించినవారి సంఖ్య 39 కి పెరిగింది.

నిన్న అర్ధరాత్రి తర్వాత అహ్మదాబాద్ నగరంలో తొమ్మిది దుకాణాలు లూటీ చేయబడ్డాయి. అయిదు దుకాణాలకు నిప్పు పెట్టడం జరిగింది. పోలీసులు బలప్రయోగం చేయలేదని, నలుగురిని అరెస్టు చేశారని పోలీసు కంట్రోల్ రూము అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చర్చ

గుజరాత్‌లో పరిస్థితిని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిన్న రాత్రి సమీక్షించింది.

దేశీయాంగమంత్రి శ్రీ దీక్షిత్ పాట్నా డుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్రం పూర్తి సహాయం చేస్తుందని తెలిపారు.

అహ్మదాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు గత నాలుగేళ్లలో సైన్యాన్ని పిలవడం యిది రెండవసారి. అహ్మదాబాద్‌లో గడచిన 18 రోజుల్లో పోలీసు కాల్పులవల్ల కనీసం 13 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. దుండగుల కత్తులకు ఒక ఎస్. ఆర్. పి., ఆఫీసర్ ఒక పోలీసు కూడా మరణించారు.

రైతులకు ప్యాస్ పుస్తకాలు: మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: రైతులకు సంబంధించిన శిస్తులు, పన్నులు వగయిరా వివరాలన్నీ తెలిపే ప్యాస్ పుస్తకాలు యిచ్చే విషయానికి ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఆలోచించగలదని, ఎల్లుండి మంత్రివర్గ సమావేశంలో తాము యీ విషయం చెబుతామని ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

రైతులకు రసీదులిక ఎరువులు ఇవ్వడానికి వేరే అనుమతి పత్రాలు అవసరం లేకుండా సాగు భూమిని తెలిపే పుస్తకాలు ఇవ్వాలని ఒక అనధికార తీర్మానాన్ని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సభలో ప్రతిపాదించారు. శ్రీయులు డి. వెంకటేశం, సి. హెచ్. పరశురామనాయుడు, ఎస్. శ్రీనివాసులురెడ్డి, ఎస్. వెంకటరత్నం, శ్రీమతి శశ్వరీబాయి, కె. రంగదాస్, అప్పదొర, శ్రీ వంక సత్యనారాయణ, వసంత నాగేశ్వరరావు, పిల్లా సూర్యనారాయణమూర్తి, పి. జనార్దనరెడ్డి, బి. రామశర్మ, టి. దామోదరరావు, సి. వి. కె. రావు, టి. పురుషోత్తమరావు, రజాఅలీ ప్రభృతులు రైతులకు ప్యాస్ పుస్తకాలు యివ్వడం అవసరమని చెప్పారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి, ఎరువులు కొరతగా ఉన్న సమయంలో యిబ్బందికి ప్యాస్ పుస్తకాలు ప్రవేశపెట్టి లాభం లేదని చెప్పారు. శ్రీ ఎ. వీరప్ప ఒక్క ఎరువులకే ప్యాస్ పుస్తకాలు యివ్వడం సరికాదని, రైతులకు సంబంధించిన పన్నులు, భూములు అన్నీ తెలిపే పుస్తకం యివ్వడం అవసరమని, ఇప్పుడు ఈ తీర్మానం అనవసరమని వాదించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్థూలంగా తీర్మానం మూల సిద్ధాంతాన్ని అంగీకరిస్తూన్నామన్నారు. రైతులకు ప్యాస్ పుస్తకాలు ఇవ్వాలనేటంటి ఆలోచన దాదాపు ఒక పుష్కరంగా ఉన్నదన్నారు. ఆ పుస్తకంలో ఏ ఏ అంశాలు చేర్చాలనేది ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని, అందువల్ల గౌరవ సభ్యుడు, తమ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు.

మంత్రి యిచ్చిన హామీ దృష్ట్యా శ్రీ కృష్ణ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

ఇరువాత హరిజనులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడిన జాతులకు ఇళ్లస్థలాలు, సాగు భూములు పట్టాలు యిప్పించాలని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై సర్చ ప్రారంభం కగా సభ రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదాపడింది. శ్రీ లాజ రామనాథం అధ్యక్షస్థానంలో ఉన్నారు.

---:o:---

గుజరాత్ చీఫ్ సెక్రటరీ సెలవు

అహ్మదాబాద్, జనవరి 28: గుజరాత్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. ఆర్. గలాత్ నేటి నుంచి నెలరోజులు సెలవు మీద వెళ్ళారు. శ్రీ ఎన్. ఎం. దుదాని, అదనపు ప్రధాన కార్యదర్శి గుజరాత్‌లో అసమర్థుడు కొనకుండా జరిగిన ఈ పరిణామంలో, ప్రధానకార్యదర్శి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

కల్లోలితమైన అహ్మదాబాద్‌లో సైనిక అజ్మాయిషీలోపాటు సంభవించిన ఈ పరిణామానికి రాజకీయ, ప్రభుత్వ వర్గాలలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు.

ప్రభుత్వంతో మీకు అభిప్రాయభేదాలు వచ్చాయా అన్న ప్రశ్నకు శ్రీ జలాల్ సమాధానమిస్తూ నేటి నుంచి నెలపు మీదనెడుతున్నానని మినహా మరింకేమీ చెప్పనన్నారు.

శ్రీ కె. కేశవరావు

హైదరాబాదు, జనవరి 28: శ్రీ కె. కేశవరావు, సాంఘిక సంక్షేమ— ఉపాధి శాఖలో డిప్యూటీ సెక్రెటరీ సర్వీసును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శిగా నియామకానికి అప్పగించారు.

---:o:---

కె యంబత్తూరు, జనవరి 28: కె యంబత్తూరు లోక్‌సభ సీటుకు నేడు డమ్మీలతో 11 నామినేషన్‌లు దాఖలు చేశారు. వాని పరిశీలన మంగళవారం జరుగుతుంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు బిల్లు: మంత్రి చనుమోలు వెంకటరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: రాష్ట్ర రహదారులు, భవనాలశాఖామంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు చెప్పినారు, మహారాష్ట్రలోని పరిణామాల సద్వినియోగానికి, ప్రమాదాల నివారణకు అనుకూల విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లు తెచ్చే విషయం ఆలోచిస్తుందని, రహదారుల విశాలం చేసే విషయంలో కూడా శ్రద్ధ వహిస్తుందని శాసన సభలో యివాళ చెప్పారు.

కాంగ్రెస్‌పక్ష సభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డి రాజమార్గాలపై ప్రమాదాలను నివారించడానికి వాహనాలు జంతువులు నడిచే సందర్భంలో కొన్ని నియమాలు పెట్టే విషయమై ఒక అనధికార బిల్లును ప్రతిపాదించారు.

శ్రీ సీకటి పరశురామనాయుడు బిల్లును వ్యతిరేకించారు. శ్రీ సి. వి. కె. రావు ఉప్పు నిబంధనలు సరిగా అమలు జరిపితేవాటి కొత్తది అవసరమన్నారు. శ్రీమతి శశ్వరీబాబు రోడ్డు ప్రమాదాలను గురించి తమ ఆందోళనను వెల్లడిస్తూ, రహదారుల జాగ్రత్తగా వాడుకునేట్లు చూడాలన్నారు. శ్రీ పరాసరత్నారాయణ రహదారుల విస్తరణం చేయడం వలన యిబ్బంది బిల్లులవల్ల లాభం లేదని, అందువల్ల గౌరవ సభ్యులు బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.

మంత్రి సమాధానం యిస్తూ శ్రీ నారాయణరెడ్డి తమ బిల్లును ఉపసంహరించుకున్నారని తెలిపారు.

శ్రీ కాజరామనాథం అధ్యక్షస్థానంలో వున్నారు.

---:o:---

మంగళగిరి వద్ద రైల్వే వోవర్ బ్రిడ్జి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 28: గుంటూరు—విజయవాడ రోడ్డులో మంగళగిరి వద్ద రైల్వే వోవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం సంకల్పించిందనీ దీనికిఅంచనాలు తయారు కావడం సర్వే పూర్తి కావడం జరిగిందని అంచనాలు త్వరలోనే సంబంధిత శాఖలవారి పరిశీలనకు పంపుతామని రహదారుల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు నేడు శాసనసభలో శ్రీ డి. కృష్ణారెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

నిధుల కొరత వల్ల తుంగభద్ర కాల్వపని సాగలేదు: అంచనాల సంఘంవిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణాన్ని గూర్చి 1972—73 సంవత్సరానికి అంచనాల సంఘం వారు తమ నివేదికను శాసన సభవారికియివ్వాలనుకున్నప్పుడు కాలువ రెండవ దశ నాలుగవ ప్రణాళికాంతానికి పూర్తి కావలసి వున్నదని దీన్నిపూర్తి చేయడానికి 11 కోట్ల 32 లక్షల రూపాయలు పని జరుగవలసి వున్నదని తెలియజేశారు.

ప్రభుత్వం సరిగా నిధులు కేటాయించకుండడంవల్ల పని మరుగుకూ జరుగకపోవడమే కాకుండా 1972—73 లో 150 లక్షల రూపాయలు కేటాయించడానికి వీలు తెలిపారు. ఏటా సగటున 3 కోట్ల రూపాయలు చొప్పున యిచ్చినా పనులేళ్లూ పూర్తి కాగలవని వారు సభవారికి తెలియజేశారు.

ఈ కాలువ మొదట ఏటిలో అంతపురం కథా దగ్గరలో 119115 ఎకరాలకు నీరు అందించగలదన్నారు. కాలువ రెండవ దశకు 1641 లక్షల రూపాయలు అంచనా వేశారని, ఇందులోనే ఇతరదండల కాలువ నాలుగవ ప్రణాళిక పూర్తయినట్లు, మొదటిదశలో 67 శాతమే అయినట్లు అంచనా వేశారు. పని అసంపూర్తి అయినందువల్ల కాలువ పొడవునా పిచ్చిమొక్కలు పెరిగి పోవడమే కాక పూడికలు తేలక పోవడమని తెలియజేశారు.

అంధ్రప్రదేశ్ నీటిపారుదల చట్టాన్ని వెనక్కిపంపి చట్టం సమగ్రంగా మారిస్తే అయినట్టు త్వరగా వృద్ధి కాగలదని అంచనాల సంఘం సూచించింది.

అయినట్టు స్థిరీకరణ పద్ధతులను పునర్విమర్శన చేయాలనీ, ఇందుకోసం ఒక సమన్వయాధికారిని నియమించాలనీ అంచనాల సంఘం వారు సూచించారు. కాలువనీటిని చెరువులోకి కూడా మళ్లించాలనీ మొదటి దశలోని కాలువకు దాన్నుండి పిలిచుంటు గాత్ర పూడికలు తీయించాలనీ అంచనాల సంఘం వారు సూచించారు.

ఈ సంఘానికి అధ్యక్షురాలు శ్రీమతి [illegible] అమ్మ. అదే యీ రోజు [illegible] నివేదికను సమర్పించారు.

చిత్రకళల అభివృద్ధి: కేటాయించిన సొమ్ము ఖర్చు చేయనిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28: ప్రభుత్వం వసూలు చేసే వినోదపు పన్నులో సినిమాలు, చిత్రకళలు అభివృద్ధి పరచడానికి కేటాయించిన నిధులను వినియోగించనందుకు ఇవాళ శాసనసభలో పలువురుసభ్యులు విమర్శించారు.

1969—70 లో వినోదపుపన్ను రు. 377.56 లక్షలు, ప్రదర్శన పన్ను రు. 12.47 లక్షలు, 70—71 లో వినోదపు పన్ను రు. 438.85 లక్షలు, ప్రదర్శన పన్ను రు. 14.49 లక్షలు వసూలు చేసినట్లు శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జవాబిచ్చారు. ఇందులో రెండు శాతం సినీమాలు, చిత్రకళల అభివృద్ధికి కేటాయించబడిందనీ, అందు నిమిత్తం ఏమీ వ్యయపరచలేదనీ మంత్రి చెప్పారు.

సినీమాలకు, చిత్రకళలకు కేటాయించబడిన మొత్తాలు అందుకు సినియోగపరచనందుకు శ్రీ సి. వి. కె. రావు, శ్రీ కొండా లక్ష్మణ ప్రభృతులు విమర్శించారు.

మరో పరిపాలనా సంస్కరణల సంఘం

ఆర్థిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలలో ప్రతిష్టంభన కలిగే పరిస్థితి ఉండరాదన్నారు. పరిపాలనా యంత్రాంగం పునర్వ్యవస్థీకరణకు అవసరమైతే మరో పరిపాలనా సంస్కరణల సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆర్థికమంత్రి ముఖ్యమంత్రి సూచించారని తెలియజేశారు.

డిప్లొమా ఇంజనీర్ల సమస్యల పరిశీలనకు సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: ప్రభుత్వ శాఖలలో పనిచేసే డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు కూలంకషంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోడానికి మధ్యతరహా నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇంజనీర్ల ప్రథమ సమ్మేళనానికి ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. మధ్యతరహా నీటిపారుదల మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, పురపాలక శాఖ మంత్రి శ్రీ వల్లపు సుబ్బారాయుడు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ డిప్లొమా ఇంజనీర్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించగలదని హామీ యిచ్చారు. ప్రస్తుతం నిధుల కొరత వల్ల నీటిపారుదల ప్రాజెక్టులలో సహా అనేక కార్యక్రమాలు నిలిచి పోయాయనీ, ఇంజినీరింగ్ సిబ్బంది పనిచేసే అన్ని పథకాలు పూర్తిగా అమలు చేయడానికి కావలసిన వనరులను సంపాదించడానికి తాము త్వరలో ఢిల్లీ వెళుతున్నామనీ శ్రీ వెంగళరావు చెప్పారు. పనులు పూర్తి చేయడానికి సొమ్ము లేక పోతే రిట్రెంచ్ చేయవలసి ఉంటుందనీ, అయితే అన్నివసతులు అమూలాగ్రంగా అమలు కోసం యత్నిస్తున్నామనీ, డిప్లొమా ఇంజనీర్లు కూడా ప్రభుత్వ ఆర్థిక స్థితిని గమనించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

నిధులు కొరత వల్ల తుంగభద్ర కాల్వపని సాగ లేదు: అంచనాల సంఘంవిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణాన్ని గూర్చి 1972—73 సంవత్సరానికి అంచనాల సంఘం వారు తమ నివేదికను శాసన సభవారికియివ్వాలనుకున్నప్పుడు కాలువ రెండవ దశ నాలుగవ ప్రణాళికాంతానికి పూర్తి కావలసి వున్నదని దీన్నిపూర్తి చేయడానికి 11 కోట్ల 32 లక్షల రూపాయలు పని జరుగవలసి వున్నదని తెలియజేశారు.

ప్రభుత్వం సరిగా నిధులు కేటాయించకుండడంవల్ల పని మరుగుకూ జరుగకపోవడమే కాకుండా 1972—73 లో 150 లక్షల రూపాయలు కేటాయించడానికి వీలు తెలిపారు. ఏటా సగటున 3 కోట్ల రూపాయలు చొప్పున యిచ్చినా పనులేళ్లూ పూర్తి కాగలవని వారు సభవారికి తెలియజేశారు.

ఈ కాలువ మొదట ఏటిలో అంతపురం కథా దగ్గరలో 119115 ఎకరాలకు నీరు అందించగలదన్నారు. కాలువ రెండవ దశకు 1641 లక్షల రూపాయలు అంచనా వేశారనీ, ఇందులోనే ఇతరదండల కాలువ నాలుగవ ప్రణాళిక పూర్తయినట్లు, మొదటిదశలో 67 శాతమే అయినట్లు అంచనా వేశారు. పని అసంపూర్తి అయినందువల్ల కాలువ పొడవునా పిచ్చిమొక్కలు పెరిగి పోవడమే కాక పూడికలు తేలక పోవడమని తెలియజేశారు.

ప్రభుత్వం సరిగా నిధులు కేటాయించకుండడంవల్ల పని మరుగుకూ జరుగకపోవడమే కాకుండా 1972—73 లో 150 లక్షల రూపాయలు కేటాయించడానికి వీలు తెలిపారు. ఏటా సగటున 3 కోట్ల రూపాయలు చొప్పున యిచ్చినా పనులేళ్లూ పూర్తి కాగలవని వారు సభవారికి తెలియజేశారు.

ఈ కాలువ మొదట ఏటిలో అంతపురం కథా దగ్గరలో 119115 ఎకరాలకు నీరు అందించగలదన్నారు. కాలువ రెండవ దశకు 1641 లక్షల రూపాయలు అంచనా వేశారనీ, ఇందులోనే ఇతరదండల కాలువ నాలుగవ ప్రణాళిక పూర్తయినట్లు, మొదటిదశలో 67 శాతమే అయినట్లు అంచనా వేశారు. పని అసంపూర్తి అయినందువల్ల కాలువ పొడవునా పిచ్చిమొక్కలు పెరిగి పోవడమే కాక పూడికలు తేలక పోవడమని తెలియజేశారు.

శ్రీ లంకా ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్న దృశ్యం.

దేవులపల్లి దొంగనోట్లకేసు: 12 మందిపై అభియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: 1972 మే అరు వారంలో పశ్చిమ గోదావరిజిల్లా పెంటపాడు తాలూకా, దేవులపల్లి గ్రామంలో దొంగనోట్ల ముద్రణకు అవసరమైన పరికరాలు పోలీసులు దాడి చేసి స్వాధీనపరచుకున్నారని ఈ సందర్భంగా 12 మందిని అరెస్టు చేసి అభియోగ పత్రం దాఖలు చేశారని, ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు యివాళ ఉదయం శాసనసభలో శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి (సి. పి. ఐ.) అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

పశ్చిమాలు సక్రమ మార్గంలోకి రావడానికి సహకరించే విధంగా అలాంటి ఖయిదీల పట్ల మానవతా దృష్టిలో వ్యవహరించవలసిన అవసరం గురించి ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి తేలిపారని శ్రీ ఎం. నారాయణరెడ్డి అడిగిన ప్రశ్నకు బదులుగా శ్రీ వెంగళరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో యింతవరకు 79 మంది పశ్చిమాలు ఖయిదీలను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

పశ్చిమాలు ఉగ్రవాద ఖయిదీలను మామూలు నిధులుగా పరిగణించడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. క్షేత్ర నేరాలు చేసి, అభిప్రాయాలు మార్చుకున్న ఉగ్రవాదులు, అశాంతి, అరాచకం అదుపునకు తీసుకుని తమ ప్రయోజనాలు త్యజించుకుని సాధారణ పౌరులు, సంఘ విద్రోహులు, సహజంగా చట్టం దుండగు గౌరవం పొంది క్షేత్రవాద నేరాలకు లోనై, నిర్బంధంనుండి విడుదల చేయడానికి, పునరావాసం కల్పించడానికి అర్హులు అనే మూడు విధులుగా వర్గీకరణ జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

జాగ్రత్తగా పరిశీలించిన పిదప, 79 మంది పై ప్రాసిక్యూషన్‌లు ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అడుగగా చెప్పారు. మరో వ్యక్తిని నిర్బంధంనుండి విముక్తి చేయాలని, మూడవ వర్గానికి చెందిన వీడుగురికి శిక్ష తగ్గించాలని నిర్ణయించబడిందని, మరి కొన్ని కేసులు పరిశీలనలో వున్నాయని శ్రీ వెంగళరావు వివరించారు.

శ్రీ గాలి చంద్రయ్య అనే వ్యక్తి పశ్చిమాలు అని 1972 ఏప్రిల్‌లో అరెస్టు చేశారనే విషయం యదార్థం కాదని శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి చెప్పారు.

కొంతమందిని పశ్చిమాలుగా నిర్బంధంలోకి తీసుకుని అజాజాలేకుండా చేస్తున్నారని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి ఖండించారు.

శాసన సభ్యులకు నియోజక భృతిగా రు. 250 మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: శాసన సభ్యుల నియోజకవర్గపు భృతిని రు. 250ల మేరకు కొత్తగా మంజూరు చేస్తూ శాసన సభ్యుల సౌకర్యాల పెంపుదల విషయాల పరిశీలిక సంఘం చేసిన సిఫార్సులను సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు. సభ్యులు టెలిఫోన్ సౌకర్యాలు తదితర సౌకర్యాలను కల్పిస్తూ యీ సంఘం చేసిన వివిధ సిఫార్సులను కూడా సభాపతి సభవారికి వెల్లడించారు. ఈ సిఫార్సులు యీ ఏడాది ఫిబ్రవరి నుంచి అమలులోకి వస్తాయి.

శాసన సభ్యులకు యిప్పుడు నెలకు రు350 వేతనం వస్తోంది. ఇప్పుడు కొత్తగా మంజూరుచేసిన నియోజకవర్గపు భృతితో కలిపి మొత్తం రు 600 వస్తుంది. దీని గాక శాసనసభ్యుల సమావేశాలు జరుగుతున్న పుడు రోజుకు రు. 30 లు ఎలవెన్సు యిస్తారు.

ప్రభుత్వం ఈ సిఫార్సులను అమోదించిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. శాసన సభ్యులు శాసన సభ సమావేశాలకు హాజరయినప్పుడు వారికి శాసన సభ్యుల నూతన వసతి గృహ సింగిల్ రూమ్స్‌లో పుచిత వసతి సౌకర్యం కల్పిస్తారు. ఈ సౌకర్యం కలుగజేయబడని వారికి రోజుకు రు. 15 లు చెల్లిస్తారు.

సభ్యులకు రాష్ట్రంలో పర్యటించటానికి ఆర్. టి. సి. బస్సు పాసులు, రైల్వేపాసులు యివ్వాలని సభ్యులుసూచించారు. శ్రీయుతులు చేముబర్తి శ్రీకిష్ణ, వంకాసత్యనారాయణ పి. గోవర్ధనరెడ్డి ప్రభృతులు శాసన సభ్యుల సౌకర్యాల పెంపుదలకు సభ్యుల సూచనలను పాటుపడుతూన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ అత్యవసరసభ్యుల అభిప్రాయాలను తెలుసుకునే వాటిని సిఫార్సులలో పాటు పర్యటన జరిగిందని ఇప్పుడు బిల్లు తీసుకురావాలంటే ఆలస్యం అవుతుందని అన్నారు. ఫిబ్రవరి నుంచి యీ సిఫార్సులు అమలులోకి వస్తున్నట్లు తెలిపారు.

శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షతన గల యీ సంఘం శాసన సభ్యులు తమ నియోజకవర్గాలలో తమ కార్యకలాపాల అభివృద్ధికి నీలుకల్పిస్తు వారికి నియోజకవర్గపు భతిని మంజూరు చేయటాని నిర్ణయించింది.

శాసన సభ్యులకు, శాసనమండలి సభ్యులకు జీతాలు, భత్యాలు కలిపి నెలకు యిక ముందు రు. 900 దాకా రాగలవని అధికార వర్గాల ద్వారా

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. మాఘ శు. షష్ఠి:
1974 వ సం. జనవరి 29 మంగళవారం
మంగ: శు. షష్ఠి: తా. 1.39, రేవతి: తె. 5.15, వర్జ్యం: సా. 4.48 మొదలు 6.28 వరకు.

1974 వ సం. జనవరి 30 బుధవారం
బుధ: శు. సప్తమి. తా. 1.28, అశ్విని: తె. 5.35, వర్జ్యం: తా. 1.32 మొదలు 3.09వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఓరులేయని యొనరించిన
నరవర యప్రతిభుడు తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(సుభాషితము)

శ్రీ ప్రమాదినామ సం. మాఘ శు. షష్ఠి:
మంగళవారం

గుజరాత్ పరిస్థితి

—— —:o:— ——

గుజరాత్‌లో అధిక ధరలకు వ్యతిరేకంగా ఆరంభమైన ఆందోళన చివరకు అల్లర్లుగా పరిణమించి మొత్తం రాష్ట్రాన్ని కల్లోలంలో ముంచివేసింది. వివిధ ప్రాంతాలలో ఈ అల్లర్ల వల్ల ఆస్తిపాస్తులు విపరీతంగా నష్టమవడంతోపాటు అనేక నిండు ప్రాణాలు కూడా ఆహుతి అయిపోయాయి. అధికారిక సమాచారాన్ని బట్టి ఇంతమటుకు 405 సార్లు జరిగిన కాల్పులలో 37 మంది ప్రాణాలు కోల్పోయి [redacted] తెలిసింది. అనధికారిక అంచనా [redacted] ఎక్కువే ఉండవచ్చు. ఇప్పటికింకా అనేక పట్టణాలు కర్ఫ్యూలో మునిగి ఉన్నాయి; ఇప్పుడు అహ్మదాబాద్ నగరపాలన సైన్యం కైవసం చేసుకొంటోంది. దీనిని బట్టి రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత తీవ్రంగా దెబ్బ తిన్నాయో, పరిస్థితి ఎంతగా క్షీణించిపోయిందో ఊహించవచ్చు.

దీనికంతటికి కారణం సంఘ విద్రోహశక్తులు, వాటి వెనకాల వున్న ప్రతిపక్షాలు అని అధికారంలో వున్నవారు ఇంకా అంటున్నారు. ఒక క్లిష్టపరిస్థితి ఏర్పడినప్పుడు ప్రతిపక్షాలు స్వప్రయోజనానికి వినియోగించుకొనడం సంఘ విద్రోహ శక్తులు తలదూర్చి దౌర్జన్యాలు రెచ్చగొట్టడం సహజం. అయితే అటువంటిది యేర్పడకుండా జాగ్రత్తపడటం పాలకుల బాధ్యత. సుమారు నెలరోజుల క్రితం ఈ ఆందోళన అంకురించినప్పుడు, అధిక ధరలతో సతమతమవుతున్న ప్రజల ఇబ్బందులపట్ల పాలకులు ఏ కొంత ఆసక్తి చూపినా, విద్యార్థుల సమస్యలపట్ల ఏకాస్త చొరవ చక్కగా ప్రదర్శించినా పరిస్థితి ఇంతదాకా వచ్చి ఉండకపోవచ్చు. అది లేకపోగా కాంగ్రెస్‌పార్టీ ప్రజల దృష్టిలో పలచబడిపోవడం, మంత్రివర్గంలో కూడా చీలికలు తలఎత్తడం జరిగి, పరిస్థితుల నెదుర్కోడానికి బల ప్రయోగమే శరణ్యమైంది.

శాంతి భద్రతలను కాపాడటానికి బల ప్రయోగము అవసరం కావచ్చు. కాని ఇది కేవలం శాంతిభద్రతల సమస్యకాదు. శాంతి భద్రతలు చక్కబడినా, వివిధ రంగాలలో, ముఖ్యంగా ఆహారరంగంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి, అశాంతి తొలగిపోదు. ఆర్థికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందు లేమిటో అధిక ధరలవల్ల వారి జీవితం ఎంత దుర్భరంగా తయారైనదో ప్రభుత్వం అర్థం చేసుకొని కనీసం నిత్యావసర పదార్థాలైనా సక్రమంగా లభించేట్లు చూడగలిగితే పరిస్థితి కొంత ఉపశమించవచ్చు.

ఈనాడు గుజరాత్‌లో ఏర్పడిన పరిస్థితులు కాంగ్రెసు పార్టీకి కనువిప్పుకావాలి. అక్కడి పరిస్థితుల ప్రభావం మిగతా రాష్ట్రాలపై కూడా ప్రసరించకుండా జాగ్రత్త పడాలంటే, సామాన్య ప్రజల జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసే తమ విధానాలను అధికార కాంగ్రెసు పార్టీ సవరించుకోడం అవసరం. ఇది ఎంత త్వరగా జరిగితే అంత మేలు.

పశ్చిమ గోదావరి జిల్లాలో

దుర్బలవర్గాల కోసం రు 30 లక్షల ఖర్చు

ఏలూరు, జనవరి 28: రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఇక్కడ పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామి రెడ్డి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లాలో దుర్బలవర్గాల సంక్షేమం కోసం గత మూడు మాసాలలోను 30 లక్షల రూపాయలనుఖర్చు చెట్టడం జరిగిందని శ్రీ రెడ్డి వెల్లడించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీఅల్లూరి బాపిరాజు కూడా మాట్లాడారు. జనాభా లెక్కల సేకరణ విషయంలో గణనీయమైన కృషి చేసిన శ్రీ టి. వి. ఆనందకుమార్ శ్రీ మదన్‌మోహన్‌రెడ్డిగార్లకు రాష్ట్రపతి రజత పతకాలను కలెక్టరు ప్రదానంచేశారు.

పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ బిల్లర్లముడి నరసింహారావు జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. శ్రీఅనుదీప అప్పల స్వామి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మాలే కృష్ణారావు, మాదాక అప్పల స్వామి, కె. చంద్రరావు ప్రసంగించారు. సి.ఆర్.ఆర్. కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. కృష్ణయ్య, మునిసిపల్ కార్యాలయంలో శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఇ. ఏ. డి. పి. పాలులో జరిగిన సభలో శ్రీ శీర్ల బ్రహ్మయ్య శ్రీ ఎం. ఎల్. నరసింహారావు ప్రసంగించారు. శ్రీ కుమారస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. సూర్యనారాయణమూర్తి స్వాగతం పలికారు. (స్వ.వి.)

మద్రాసులో నౌక మూడపట్టి సముద్రములో పడిన వ్యక్తులు: అపాయం తప్పిన స్థితి

మద్రాసు, జనవరి 28: మద్రాసు రేవులో ఎస్. వి. "చిదంబరం" అనే ప్రయాణికులనౌకను ఎక్కటానికి ప్రయత్నించినప్పుడు, మొన్న సముద్రంలోకి పడిపోయిన సుమారు 12 మంది వ్యక్తులు, ఎంతో ఆశ్చర్యకరంగా ప్రాణాపాయంనుంచి తప్పి బయటపడగలిగారు. రేవు అధికారులు, నౌక సిబ్బంది వేళకి రక్షణ చర్యలు సాగించటంతో వీరు బయటపడగలిగారు.

ఆ తర్వాత దగ్గర్లోని స్టాన్‌లీ ప్రభుత్వ ఆసుపత్రిలో అపుట్— పేషెంట్స్‌గా వారికి చికిత్స చేయించడం జరిగింది.

రిపబ్లిక్ దినోత్సవం సెలవు సందర్భంగా మద్రాసురేవును సందర్శించటానికి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో ఆ నౌకని ఎక్కటానికి గ్యాంగ్‌వేలో అందరూ ఒకేప్రక్కకు జరగటంతో అది బరువు ఎక్కువై ఒరగటంతో యీ ప్రమాదం సంభవించినట్లు చెపుతున్నారు.

సముద్రంలో పడిన సుమారు 12మందిలో స్త్రీలు, పిల్లలు కూడావున్నారు.

స్టాన్లీఆసుపత్రిలో చేరుకొని పోలీసు వారిలో ఇద్దరిని పరీక్షించే నిమిత్తం పంచి వేయటం జరిగిందనిపోలీసులుతెలియచేశారు.

అహ్మదాబాద్‌లో శాంతి భద్రతల బాధ్యత సైన్యానికి అప్పగింత: కర్ఫ్యూ ఉల్లంఘించినవారి కాల్చివేతకు ఉత్తర్వు

అహ్మదాబాద్, జనవరి 28: అల్లకల్లోలంగా వున్న అహ్మదాబాద్ నగరంలో శాంతి భద్రతలను పరిరక్షించే బాధ్యతను స్వీకరించవలందిగా సైన్యాన్ని కోరడం జరిగింది.

సైనిక దళాలు నేటి మధ్యాహ్నం నుంచి ఈ కొత్త బాధ్యతను నిర్వర్తిస్తాయి.

అల్లర్లను ఆణచివేయడంలోను, శాంతి భద్రతలను పరిరక్షించడంలోను పౌరఅధికారులకు సాయపడడానికి సైన్యానికి పిలుపు యిచ్చినట్లు అధికారవర్గాల వారు చెప్పారు.

నేటి ఉదయం ఆరు గంటలకు సడలించనున్న కర్ఫ్యూను శాంతి భద్రతల నిర్వహణ బాధ్యతను సైన్యం చేపట్టే సమయంలో తిరిగి విధించాలని, మరలా ఉత్తర్వులు జారీ అయ్యేవరకు దీనిని అమలులో వుంచాలని నిన్నటికల్లా జరిగిన రాష్ట్ర ప్రభుత్వ అధికారుల, సైన్యాధికారుల సమావేశంలో నిర్ణయించారు.

కర్ఫ్యూను చాలా కట్టుదిట్టంగా, కటినంగా అమలు జరుపుతారు. ఉల్లంఘించినవారిని కాల్చివేసేందుకు కూడా ఉత్తర్వులు జరిగాయి. కర్ఫ్యూ సమయంలో బయట తిరిగేందుకు పాసులు కల్గివున్నవారు పోలీసు కమిషనర్ కార్యాలయం నుంచి కొత్త పర్మిట్లను తీసుకోవలసి వుంటుంది.

సరిహద్దు భద్రత దళానికి చెందిన పటాలాలు అప్పుడే నగరంలోని కల్లోలిత ప్రాంతాలలో సోహరించి ఉన్నాయి. 1969లో మతకలహాలు చెలరేగినప్పుడు అహ్మదాబాద్‌కు సైన్యాన్ని పిలిపించారు. ఆ తర్వాత మళ్లీ అప్పుడు పిలువవలసి వచ్చింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నిన్నరాత్రి రేడియోలో మాట్లాడుతూ సంఘ వ్యతిరేక శక్తులు లూటీలు, గృహదహనాలు జరుపుతూ నిల్లుకార్మికులను వేధిస్తూ ఉత్పత్తిని దెబ్బతీస్తూ భయోత్పాత వాతావరణాన్ని సృష్టించడంవల్ల సైన్యం సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరవలసివచ్చిందన్నారు.

ముఖ్యమంత్రి గడ్డిబొమ్మకు అంత్యక్రియలు

అహ్మదాబాద్ శివారులోని శాహ్‌పూర్‌లో నిన్న మధ్యాహ్నం 3 వేల మంది నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ముఖ్యమంత్రి గడ్డిబొమ్మకు "అంత్యక్రియలు" జరిపారు. వారు మొదట ఆ బొమ్మను పూరేగించి తర్వాత దహనం చేశారు. పోలీసులు ప్రదర్శకుల వెంట ఉన్నారుకాని జోక్యం చేసుకోలేదు.

మొత్తం 37 మంది మృతి

గుజరాత్ అల్లర్లలో పోలీసు కాల్పులలో శాంతవరకు 37 మంది మరణించారు. 88 మంది గాయపడ్డారు. జనం జరిపిన కాల్పులలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్ మరణించారు. పోలీసులు శాంతవరకు 405 సార్లు కాల్పులు జరిపారు.

రాజ్‌కోటలో కర్ఫ్యూ

రాజకోటలో నిన్నరాత్రి 10 గంటల నుంచి నేటి ఉదయం ఆరుగంటల వరకు కర్ఫ్యూ విధించారు.

సైన్యం ప్రవేశం

శాంతి భద్రతలను పరిరక్షించడంలో పౌరఅధికారులకు తోడ్పడేందుకు సైన్యం నిన్నరాత్రి అహ్మదాబాద్ నగరంలో ప్రవేశించినట్లు ఆకాశవాణిలో నిన్నరాత్రి ప్రకటించింది.

నెహ్రూ స్మారక గ్రంథాలయ భవనం

న్యూఢిల్లీ, జనవరి 28: నెహ్రూస్మారక గ్రంథాలయాన్ని నెలకొల్పడానికి ఒక పెద్ద భవనాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న అంకితం చేస్తూ, ఇది ఎంతో సముచితమైన ప్రాధాన్యతగల విషయమని అభివర్ణించారు.

ఈ ఉత్సవానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కేంద్రమంత్రులు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ చరిత్రను స్పష్టించిన వాడేగాక గొప్పరచయిత కూడా కావడంవల్ల ఈ చారిత్రక అధ్యయనం, పరిశోధనా కేంద్రానికి శ్రీ నెహ్రూ పేరుపెట్టడం ఎంతో తగినదిఅన్నారు. ఈ గ్రంథాలయంలో ఇప్పటికే 55 వేలకు పైగా గ్రంథాలు ఉన్నాయనీ, వీటిలో శ్రీ నెహ్రూకు సంబంధించినవి సుమారు వేయిఉన్నాయనీ రాష్ట్రపతి అన్నారు.

రావల్పిండి, జనవరి 28: వారం రోజులలోగా పాకిస్తాన్ విడిచి పోవాలని తమకు ఉత్తర్వులు జారీఅయినవారుని ఢాంచి వార్తా సంస్థ ఎ.ఎస్.పి.విలేకరి ఒకరు నిన్న తెలిపారు.

ఏలూర్లో కాంగ్రెస్ ఆఫీస్ తాళాలు పగులగొట్టి రిపబ్లిక్ ఉత్సవం

ఏలూరు, జనవరి 28: కాంగ్రెసు కార్యాలయం తాళంవేసి వుండగా బలవంతంగా తలుపులు తెరచి, రిపబ్లిక్ దినోత్సవం జరుపబడిన వింత సంఘటన యిచ్చట జిల్లా కాంగ్రెసు కార్యాలయ భవనంలో జరిగింది.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరిపేందుకు కొందరు స్థానిక కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు మొన్న ఉదయం పట్టణ కాంగ్రెసు కార్యాలయానికి వెళ్ళారు. కానితలుపులు తాళం వేసివున్నాయి. ఆ తాళం చెవులు కలిగివుండే జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు కుమారి ఆచంట కళావతి ఎంతసేపటికీ కార్యాలయానికి రాక పోవడంతో వారు ఆ తాళపు గొళ్లెమును బలవంతంగా తొలదీసి తలుపులు తెరచి, కార్యక్రమం పూర్తి చేసుకున్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు ఆపూట అసలు కార్యాలయానికి రాలేదు. కాగా అర్ధరాత్రి ఈ విషయం తెలిసి ఆమె కాంగ్రెసు కార్యాలయానికి వెళ్ళివచ్చిన తరువాత, తమ కార్యాలయం తలుపులను పోలీసులు అక్రమంగా తెరిచారని, జిల్లా కాంగ్రెసు సంబంధించిన రికార్డు, కొన్ని వస్తువులు దొంగిలించబడ్డాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. (స్వ.వి.)

ఉత్పత్తి పెరిగితేనే ఆర్థిక వ్యవస్థ మెరుగుదల: జగ్జీవన్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 28: క్షేత్రాలలోను కర్మాగారాలలోను ఉత్పత్తిని చెప్పుకోదగ్గంతగా పెంచేతప్పటికు దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడదని రక్షణశాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

ఢిల్లీ షెడరేషన్ రోటరీక్లబ్ చార్టర్ సమర్పణోత్సవ సభలో ప్రసంగిస్తూ, భారత్ యిప్పటికీ దిగుమతి చేసుకుంటున్న వస్తువులను ఉత్పత్తి చేసి పారిశ్రామికులకు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదికవేర్పరిచి తీరాలని ఆయన అన్నారు.

పంటలు బాగా పండినప్పటికీ, ధరలు పెరుగుతున్నవని, అంటే ఎక్కడో ఏదో లోపం వున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రణాళికల పద్ధతి సరిగా లేదనే వారు తప్పులు దిద్దుకునే మార్గాలు సూచించాలని ఆయన కోరారు.

పారిశ్రామికులు తమ లాభాలను తిరిగి పరిశ్రమలలో మదుపు పెట్టి ఉత్పత్తిని పెంచకపోతే, దారిద్ర్యం తొలగింపు ఒట్టి స్వప్న మాత్రంగా వుండి పోతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు. అలాగే వర్షాల తాకిడిలో దారిద్ర్యం అధికంగా దెబ్బ తిన్న దేశాల సంక్షేమానికి ప్రమాదం కలిగించవచ్చునని ఆయన అన్నారు.

దేశంలో బ్యాంకింగ్ సంస్థల గురించి ప్రస్తావిస్తూ, దీనికోసం భారత్ విదేశీయులపై పూర్తిగా ఆధారపడడం లేదని, అయితే ప్రభుత్వం, ప్రజల సాధ్యమైనంత ఎక్కువగా చమురును పొదుపు చేయాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

గుజరాత్‌లో అల్లర్లపై న్యాయ విచారణ: అద్వాని విజ్ఞప్తి

రాజకోట, జనవరి 28: గుజరాత్‌లో జరుగుతున్న అల్లర్లపై నిష్పక్షిదికమైన, రాజకీయేతరమైన న్యాయ దర్యాప్తు జరపాలని అఖిల భారత జనసంఘ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో గట్టిగా కోరారు.

ఇలాంటి న్యాయవిచారణ దేశంలో దవుర్జన్యకాండ నిరోధించడానికి తోడ్పడ గలదని ఆయన అన్నారు.

శ్రీఅద్వాని రాజకోట పట్టణంలో అల్లర్లు జరిగినప్రాంతాలలో పర్యటించారు. గుజరాత్‌లో జరిగిన సంఘటనలు బ్రిటిష్ పాలనలో కూడా ఎంతగా జరగలేదని ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వాన్ని శాసనసభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు జరుపవలసిందని తాను ఢిల్లీ వెళ్లగానే రాష్ట్రపతిని కోరగలనని ఆయన చెప్పారు.

గుజరాత్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లకు కారణాలు వివరిస్తూ కాంగ్రెసు నాయకులు 'గరీబీ హటావో' నినాదమిచ్చి ప్రజలను మోసం చేశారని నిత్యావసరవస్తువులు ఎంత మాత్రం లభించడం లేదని, పోరీలు విద్యార్థులు రహితంగా కాల్పడం జరుగుతున్నదని అద్వాని అన్నారు. పోలీసు కాల్పులలో ఇంత వరకు 31 మంది మరణించారని అధికారులు ప్రకటించారు.

దవుర్జన్య చర్యలను తమపార్టీ బలపరచదని రాజకోటలో జనసంఘం నాయకులు దవుర్జన్య చర్యలకు ప్రజలు పాల్పడకుండా ప్రశాంత పరచుతున్నారని ఆయన అన్నారు.

యాత్రిక, హోటలు, సమాచార కేంద్రం ప్రారంభం

విజయవాడ, జనవరి 28: విజయవాడ రైల్వే స్టేషనులో తుర్పు బుకింగ్ కార్యాలయం వద్ద యాత్రిక, హోటలు సమాచార కేంద్రానికి దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ టి. వి. శ్రీనివాసన్ మొన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. సాంతానం అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. గోపాలరావు ప్రసంగించారు. డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ పి. సేవగిరిరావు స్వాగతం పలికారు. అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎం. జేడీ వందన సమర్పణ చేశారు.

52 వ సర్గ

స తస్య వచనం శ్రుత్వా
వానరస్య మహాత్మనః
ఆజ్ఞాపయద్వధం తస్య
రావణః క్రోధమూర్ఛితః 1
సమాప్తమైన హనుమంతుని మాటలు విని రావణుడు క్రోధముతో మైమరచిపోయాడు. ఎదురుగా ఉన్న రాక్షసులను చూసి 'యీ వానరుణ్ణి వధించండి— తినుకొని పొండి' అని ఆజ్ఞాపించాడు.
వదే తస్య సమాజ్ఞప్తే
రావణేన దురాత్మనా
నివేదితవతో దవుత్యం
నానుమేనే విభీషణః 2
సమాప్తమైన హితబోధ వినక దురాత్ముడైన రావణుడు హనుమంతుణ్ణి వధించవలసిందని ఆజ్ఞాపించగా ఆతన చిన్నతమ్ముడు విభీషణుడు 'ప్రభువు చెప్పిన మాటలు చెప్పిన దూతను చంపడానికి అంగీకరించరేదు.
(తన ప్రభువు మాటలను చెప్పడం దూత పని. ఆ పనే హనుమంతుడు చేశాడు. ఆ మాటలు ఆతనివిగా తీసుకొని కోప్పడకూడదు. కనుక అతనిని చంపకూడదనే విధేయతతో దూత వధ కూడదని విభీషణుడు హృదయం.)
తం రక్షోధిపతిం క్రుద్ధం
రహస్య కార్యముపస్థితం
నిదిత్వా చింతయా మాస
కార్యం కార్యవిధౌ స్థితః 3
క్రోధములో మండిపడుతూన్న రాక్షసరాజుకూ, 'దూతగా వచ్చిన వానరుణ్ణి చంపండని రాక్షసరాజు ఆజ్ఞాపించడమూ— చూసి మంచివెడ్డ రాలోచించి చెయ్యవలసేది ఇది అని చెప్పదగిన బుద్ధిలో విభీషణుడు కాస్త ఆలోచించాడు.
(సమయాన్నుసరించి విభీషణుడు రాజ కార్యాలలో కర్తవ్యమును చెప్తూ ఉండడం విధిగా నిర్వర్తిస్తూ ఉంటాడు. చెప్పినది రాక్షసరాజు చెయ్యవచ్చు, చెయ్యకపోవచ్చు. అది వేరే ప్రశ్న. చెప్పడం తన పంటు. అదే ఆలోచించాడు విభీషణుడు.)
నిశ్చితార్థస్తత స్సాన్వా
పూజ్యం భ్రాతరం దుర్గబం

గుమ్మడికాయల దొంగకు పాపభీతి

ఏలూరు, జనవరి 28: పశ్చిమ గోదావరి జిల్లాలోని గుంటుగోలను గ్రామంలో ఒక రైతు తనపొలంలో గుమ్మడి పాదులు వేశాడు. దాదాపు 100 గుమ్మడికాయలు కాశాయి. వీటిని విక్రయించి పో వంద రూపాయలు ఆర్జించే క్షణంకోసం ఆ రైతు ఎదురు చూస్తున్నాడు.

గతవారం ఒక రోజు పొద్దు వే ఆ రైతు పొలం వెళ్ళిచూసే సరికి దాదాపు 50 గుమ్మడి కాయలు అదృశ్యమయినాయి. గుమ్మడికాయలు కోయబడినచోట అతడు జాగ్రత్తగా గమనించినప్పుడు, గుమ్మడికాయగుమ్మడి లోగ నుంచి కోయబడిన ప్రతిచోటా పదిపైసల నాణెం కన్పించింది. గుమ్మడి కాయ శుభం కలుగజేసేదని ఇక్కడి గ్రామీణ ప్రజలలో గట్టి నమ్మకం నాటుకు పున్నది. అందుచేత నా మాత్రంగానయినా ధర చెల్లించకుండ గుమ్మడికాయలనుదొంగిలించడం లేదా ఎవరి దగ్గర నుంచయినా తీసుకోడం తగనిపని అని గ్రామీణులు విస్తరిస్తారు. అందుచేతనే బాలోలు గుమ్మడికాయలదొంగ, తాను దొంగిలించిన ప్రతికాయకు ఒక పదిపైసల నాణాన్ని వదిలి పోయాడు!

సుందరకాండ

ఉద్యోగినుల మొదటి కోర్కె

కుమారి శ్రీ రేఖా పరంజిపాయి అనే ఒక అమ్మాయి డాక్టరేటు చేస్తూ పూనాలో ఉద్యోగినులైన వో రెండు వందల ఏబైమంది స్త్రీలని ప్రశ్నించింది. ఆ ప్రశ్నల సమాధానాలలో తేలిన సారాంశం— మన స్త్రీలకు ఆశ్చర్యం కల్గించకపోయినా— పాపం— పురుషులకు విరక్తి ధ్వనించి వుండవచ్చు. ఎందుకంటే ఏరోలో ఎక్కువమంది 'పార్ట్‌టైం' ఉద్యోగాలన్నా— సంతృప్తికరంగానే వుందుర్రి అని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

మాడూరి సమస్య

ముప్పాళ్ల కొరత

